అనుమతి లేకుండానే మెడికల్ షాపు.. సీజ్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఓ మెడికల్ షాపును డీసీఏ అధికారులు సీజ్ చేసి, ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ ఆయూబ్ పాషా నాగులబండలో డీసీఏ అనుమతి లేకుండానే మెడికల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు బుధవారం ఆ మెడికల్ షాప్‌పై దాడి చేసి.. దుకాణంతో పాటు అందులో ఉన్న 23 రకాల ఔషధాలను సీజ్ చేశారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వావిలాలపల్లి శాఖ

చిరునామా: తుకారాం కాంప్లెక్స్, వావిలాలపల్లి, కరీంనగర్ జిల్లా.

టెలిఫోన్ నెం: 83568 15831; ఇ-మెయిల్: UBIN0815837@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)}

(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వావిలాలపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద (యాక్ట్ 54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం రూ. 3,13,21,814.11/- (మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఛార్జీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: 1. మెసర్స్ మీనాక్షి పాల్మీ ఫామ్ మలియు హామీదారులు: 1) శ్రీ బండ వీరేశం, తండ్రి: బండ లక్ష్మీనారాయణ, 2) శ్రీమతి బండ విజయలక్ష్మి, భర్త: వీరేశం, 3) శ్రీమతి తొడుపునూరి గీత, భర్త: టి.సతీష్, 4) శ్రీ తొడుపునూరి ఆశిష్ కుమార్, తండ్రి: తొడుపునూరి రామాంజనేయులు, 5) శ్రీమతి మదప్ సమ్‌త మనోహర్ రావు, భర్త: జి.వీరరఘునందన్‌రావు, 6) శ్రీ గాదర్ల నారాయణరెడ్డి, తండ్రి: గోపాల్‌రెడ్డి, 7) శ్రీమతి గంప నర్మద, భర్త: లక్ష్మీనారాయణ, 8) శ్రీమతి బండుగుల కవిత, భర్త: బి.హరికిషన్, 9) శ్రీ గాదర్ల ఉదయ్ కుమార్, తండ్రి: నారాయణరెడ్డి, 10) జి.వీరరామకృష్ణరావు, తండ్రి: స్వర్లీయ మాధవ రావు, 11) జి.వీరరఘునందన్‌రావు, తండ్రి: స్వర్లీయ మాధవరావు, 12) తొడుపునూరి సతీష్ కుమార్, తండ్రి: తొడుపునూరి ఓంకారంలను కోరుతూ 01-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు 21 సెప్టెంబర్ 2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 29-06-2024 నాటికి రూ. 3,13,21,814.11/- (మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) ప్లస్ గతంలో రాబట్టుకోని వడ్డీ మరియు దానిపై వడ్డీ మరియు ఛార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరణ

1) ఆస్తి యజమాని: జి.నారాయణ రెడ్డి తండ్రి జి.గోపాల్ రెడ్డి.

జి.నారాయణరెడ్డి, తండ్రి: జి.గోపాల్ రెడ్డి, సురభి ఎన్‌క్లేవ్, కొహుర్ గ్రామం, అల్వాల్ మున్సిపాలిటి పరిధి, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల, సర్వే నెం. 8, 37 మరియు 38లో 260 చ.గజాలు లేదా 217.36 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం. 31 (పార్ట్) కలిగిన నివాస బిల్డింగ్ ఆస్తి డోర్ నెం. 4-2-52/31/1, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 19 మరియు 20, పడమర: 40 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. 31 పార్ట్, దక్షిణం: పొరుగువారి భూమి.

2) ఆస్తి యజమాని: టి. సతీష్ కుమార్, తండ్రి: తొడుపునూరి ఓంకారం.

టి.సతీష్ కుమార్ తండ్రి తొడుపునూరి ఓంకారం పేరున కలిగి ఉండి, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ పరిధిలో, డిఫెన్స్ కాలనీ వద్దగల, సర్వే నెం. 218/1లో, పార్కింగ్ ఏరియాలో కేటాయించబడిన 100 చ.అ. కార్ పార్కింగ్ ప్రదేశంతో సహా, 700 చ.గజాలు లేదా 585.20 చ.మీటర్లు విస్తీర్ణపు మొత్తం భూమిలో 43.41 చ.గజాలు లేదా 36.29 చ.మీటర్లు అవిభాజ్య వాటాతో ఆవరణ నెం. 37-34 మరియు 37-35, ప్లాట్ నెం. 341 మరియు 343పై నివాస కాంప్లెక్స్ "నైట్ బ్లైస్"లో నాలుగవ అంతస్తులో సూపర్ బిల్ట్ ఏరియా 1405 చ.అ. కలిగిన, నివాస ఫ్లాట్ నెం. 402 యావత్తు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ మరియు కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ మరియు లిఫ్ట్. కాంప్లెక్స్ సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 345, పడమర: ప్లాట్ నెం. 339, ఉత్తరం: ప్లాట్ నెం. 342 & 344, దక్షిణం: 60 అ.వెడల్పు రోడ్.

తేది: 21-09-2024 | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,

ప్రదేశం: హైదరాబాద్ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

నిర్లక్ష్యం ఖరీదు.. నిండు ప్రాణం

డంపింగ్ యార్డ్ సమీపంలో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

అమరేందర్‌రెడ్డి(ఫైల్)

రాంకీ యాజమాన్యం, జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం అలసత్వం

చెరువు నీరు రోడ్డుపై చేరడంతో భారీ గుంతలు

వాహనదారులకు ప్రమాదాలు

మృతదేహంతో డంపింగ్ యార్డ్ కార్యాలయంలో ధర్నా.. అద్దాలు ధ్వంసం

హోరెత్తిన ప్రజాగ్రహం.. సీఎం డౌన్ డౌన్.. అంటూ నినాదాలు

'పేదల ప్రాణాలు... గాలిలో దీపమేనా?' 'నమస్తే తెలంగాణ'లో ప్రత్యేక కథనం..

అయినా పట్టించుకోని వైనం

జవహర్‌నగర్/కీసర, సెప్టెంబర్ 25: ఇటీవల కురుస్తున్న వర్షాలతో డంపింగ్ యార్డ్ సమీపంలో భారీ వరద ప్రవాహం రోడ్డుపై పారుతోంది. వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. నీటి ప్రవాహం అంచనా తెలియక.. వాహనదారులు గుంతలో పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. డంపింగ్ యార్డ్ రసాయన నీటితో వస్తున్న దుర్వాసనను ప్రజలు భరించలేక పోతున్నారు. సమస్యను పరిష్కరించాలని వేడుకున్నా.. పట్టించుకున్న పాపాన పోలేదు. 'ప్రజల ప్రాణాలు... గాలిలో దీపమేనా?'.. అని 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో కథనం ప్రచురించినా.. రాంకీ యాజమాన్యం, జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించింది. వీరి నిర్లక్ష్యానికి బుధవారం ఓ నిండు ప్రాణం బలైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ సమీపంలో జరిగింది.

మృతదేహంతో ధర్నా..

మృతదేహాన్ని డంపింగ్ యార్డ్ ప్రధాన కార్యాలయానికి తరలించిన గ్రామస్తులు ధర్నా చేశారు. రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే అమరేందర్‌రెడ్డి చనిపోయాడని ఆరోపించారు. కార్యాలయంలోని అద్దాలు, పూల మొక్కలను ఆందోళన కారులు ధ్వంసం చేశారు. జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం సభ్యులు, రాంకీ యాజమాన్యం పూర్తి నైతిక బాధ్యత వహించాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు మేక లలితాయాదవ్, విక్రంరెడ్డి, మహేందర్ యాదవ్, విక్రం, సందీప్ ముదిరాజ్, తిరుమలరావు, తిమ్మాయిపల్లి గ్రామస్తులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మృతుడు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం డౌన్ డౌన్.. అంటూ..

రోడ్డు ప్రమాదంలో అమరేందర్ రెడ్డి చనిపోవడంతో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు సీఎం డౌన్ డౌన్.. అంటూ ఆందోళన చేపట్టారు. గతంలో ఎంపీగా పనిచేసిన రేవంత్‌రెడ్డికి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పూర్తిగా అవగాహన ఉన్నదని, ఆయన సీఎం అయిన తర్వాత కూడా డంపింగ్ యార్డ్ సమస్యలు తప్పడంలేదని వాపోయారు. కలెక్టర్, డంపింగ్‌యార్డ్ యాజమాన్యం వచ్చి అమరేందర్‌రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని బైఠాయించారు.

అమరేందర్‌రెడ్డిది రాజకీయ కుటుంబం..

అమరేందర్‌రెడ్డి రాజకీయ కుటుంబం నుంచి వచ్చాడు. ఆయన తల్లి మాజీ సర్పంచ్. భార్య ప్రమీల మాజీ ఎంపీటీసీ. ఆయన బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరించాడు. తిమ్మాయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడంతో తనదైన శైలి ఉంది. రోడ్డు ప్రమాదంలో అమరేందర్‌రెడ్డి చనిపోయాడన్న వార్త గ్రామస్తులకు తెలియడంతో తండోపతండాలుగా తరలివచ్చి కన్నీరుమున్నీరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని పేర్కొంటూ.. ఆయనకు నివాళులర్పించారు.

రూ.11 లక్షల పరిహారం..

డంపింగ్ యార్డ్ కార్యాలయానికి చేరుకున్న కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి ఆందోళన చేస్తున్న వారిని సముదాయించారు. అమరేందర్‌రెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి రూ.11లక్షల పరిహారాన్ని రాంకీ యాజమాన్యం ప్రకటించింది. ప్రభుత్వ పరంగా కూడా న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. త్వరలోనే రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా తాసిల్దార్ సుచరిత, ఏసీపీ మహేశ్, జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కార్పొరేటర్ రాజ్‌కుమార్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ కార్యాలయంలో మృతదేహంతో ధర్నా చేస్తున్న తిమ్మాయిపల్లి గ్రామస్తులు

డీసీఎం ఢీకొని..

తిమ్మాయిపల్లికి చెందిన కందాడి అమరేందర్‌రెడ్డి(50) బుధవారం ఉదయం జవహర్‌నగర్ మీదుగా నగరానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. డంపింగ్ యార్డ్ సమీపానికి రాగానే రోడ్డుపై వరద ప్రవాహం కనిపించింది. ఆ మార్గం నుంచి వెళ్లలేనని భావించిన అతడు.. వాహనాన్ని వెనక్కి తిప్పుకునే క్రమంలో అదుపుతప్పి పడిపోయాడు. అదే సమయంలో నీటి ప్రవాహంలో నుంచి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అతడి తలపై నుంచి వెళ్లడంతో అమరేందర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. అమరేందర్‌రెడ్డికి భార్య ప్రమీల, కుమారుడు ఉన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేశాడు. డీసీఎం డ్రైవర్‌పై జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్యాడ్మింటన్ అభివృద్ధి కోసం కృషి

మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా

హైదరాబాద్, ఆట ప్రతినిధి: మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్తా పేర్కొన్నారు. బుధవారం మల్కాజిగిరిలో అసోసియేషన్ తొలి ఈసీ సమావేశం జరిగింది. రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవంబర్ 14, 15, 16 తేదీల్లో చిల్డ్రన్స్ డే కప్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి యూవీఎం. బాబు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రభాకర్, హర్షయాదవ్, శ్రీకాంత్, నాగరాజు, రమేశ్, వేణుకుమార్, మోహన్‌దాస్ పాల్గొన్నారు.

పోలీసుల విధులకు ఆటంకం..జైలు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 25: పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు న్యూసెన్స్ చేసిన ముగ్గురికి మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ బుధవారం మల్కాజిగిరి స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది. నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. ఈ నెల 25వ తేదీ ఉదయం వినాయకనగర్‌లో జీహెచ్ఎంసీ సిబ్బంది విధుల్లో ఉండగా.. ముగ్గురు వ్యక్తులు కలిసి వారి పట్ల దుర్భాషలాడుతూ గొడవ పడ్డారు. జీహెచ్ఎంసీ సిబ్బంది వెంటనే డయల్ 100కు కాల్ చేయడంతో.. అక్కడికి వెళ్లిన పోలీసు సిబ్బంది పట్ల వినాయకనగర్‌కు చెందిన ఎస్.శ్రీకాంత్ (24), లింగస్వామి (28), ఎం.ప్రశాంత్ (27) దురుసుగా ప్రవర్తించి.. విధులకు ఆటంకం కలిగించి న్యూసెన్స్ చేశారు. ఈ మేరకు నేరేడ్‌మెట్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి, వారిని బుధవారం కోర్టులో హాజరుపర్చారు. మల్కాజిగిరి స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.లక్ష్మీకళ కేసు పూర్వాపరాలు పరిశీలించి.. వారికి 3 రోజులు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికీ రూ.2,720 చొప్పున జరిమానా విధించారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఎవరైనా పోలీసు సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినా, విధులకు ఆటంకం కలిగించినా వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

కొనుగోలు కోసం వచ్చి కొట్టేశారు..

ఖైరతాబాద్, సెప్టెంబర్ 25: బంగారు ఆభరణాలు కోనుగోలు కోసం వచ్చినట్లు నటించి.. నగలు కొట్టేసిన ఇద్దరు దొంగలను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్ వినాయకనగర్‌కు చెందిన కౌడ నర్సింగ్ రావు (40) ఎల్బక్షీషియన్. ఓల్డ్ సఫీల్‌గూడ నివాసి కారుపర్తి అరుణ్ (34) టైలర్. వీరిద్దరు బంగారు నగల దొంగతానికి స్కెచ్ వేశారు. గత నెల 6న పంజాగుట్టలోని లలితా జ్యువెల్లరీస్‌కు వచ్చారు. నగలు పరిశీలిస్తున్నట్లు నటించి.. 12.2 గ్రాముల చెవి రింగులను అపహరించుకెళ్లారు. మరుసటి రోజు నగల దుకాణంలో ఆడిటింగ్ నిర్వహించగా, చెవి రింగులు కనిపించలేదు. దీంతో, సీసీ టీవీ పుటేజీని పరిశీలించగా, వారిద్దరు దొంగతనం చేసినట్లు గుర్తించి, 8న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితులిద్దరిని అరెస్టు చేశారు.

ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

సిటీబ్యూరో (నమస్తే తెలంగాణ): బోనాలు, గణేశ్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి ఊరేగింపు ప్రశాంతంగా ముగిశాయని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గోల్కొండ హోటల్‌లో బుధవారం సక్సెస్ మీట్- 2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర సీపీ సీవీ ఆనంద్ ఇతర అధికారులను మంత్రి సత్కరించారు.

బావను చంపిన బామ్మర్దులు అరెస్టు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 25: అక్కను వేధించడంతో బావను హత్య చేసిన బామ్మర్దులను గోల్కొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ కథనం ప్రకారం.. గోల్కొండ జమాలి కుంటలో నివసించే మహ్మద్ సాధిక్ అలియాస్ హమూద్ (30), అతడి సోదరుడు రాహెద్ (28) ఆదివారం రాత్రి తమ బావ సలీంను జమాలి కుంటలో దారుణంగా హత్య చేసి పారిపోయారు. బుధవారం వీరిని గోల్కొండలో పోలీసులు పట్టుకొని విచారించగా.. తమ సోదరిని వేధిస్తున్నాడన్న కోపంతో బావను చంపినట్లు ఒప్పుకున్నారు. దీంతో వీరిద్దరిని అరెస్ట్ చేశారు.

ఓయూకు ఉత్తమ విశ్వవిద్యాలయ అవార్డు ప్రదానం చేసిన ఐఐటీ బాంబే

సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఎన్ఎంఈఐసీటీ (నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ఐఐటీ బాంబే.. ఉస్మానియా యూనివర్సిటీకి 'ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు'ను అందజేసింది. అలాగే, ఓయూలోని జియోగ్రఫీ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీకి నేషనల్ జియోస్పేషియల్ ఫ్యాకల్టీ ఫెలో అవార్డు కూడా ప్రదానం చేసింది. ఈ సందర్భంగా బుధవారం జియోగ్రఫీ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ, విద్యార్థులు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, ఉస్మానియా వైస్ చాన్సలర్ దాన కిశోర్‌ను సెక్రటేరియెట్‌లో కలిసి అవార్డుల వివరాలు తెలియజేశారు. దానకిశోర్ వారిని అభినందించారు.

అధికారులమంటూ దోపిడీ.. ఇద్దరి మహిళల అరెస్ట్

సిటీబ్యూరో: అధికారులమంటూ హోటల్స్, రెస్టారెంట్లలో తనిఖీలు చేసి దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు మహిళలను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు జీహెచ్ఎంసీ (హెల్త్) అడిషనల్ కమిషనర్ పంకజ తెలిపారు. మలక్‌పేటకు చెందిన బొగ్గుల సునీత, సికింద్రాబాద్‌కు చెందిన విజయలక్ష్మి ఫుడ్‌సేఫ్టీ, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులుగా చెబుకుంటూ.. పలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేసి దోపిడీకి పాల్పడుతున్నట్లు జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ విభాగానికి ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ ఇద్దరు మహిళలు ఈ నెల 23న అల్వాల్, కుత్బుల్లాపూర్ పరిధిలోని రెస్టారెంట్లను సందర్శిస్తున్నట్లు సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు వెంటనే సమీపంలోని రెస్టారెంట్లు, హోటల్స్‌ను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సుచిత్ర ఎక్స్‌రోడ్స్ వద్ద మెసర్స్ గిస్మత్ జైల్ మండి రెస్టారెంట్ నిర్వాహకులు సంబంధిత మహిళలను పట్టుకుని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఆమె తెలియజేశారు. సునీత, విజయలక్ష్మిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

VEHICLE FOR SALE

★M/s Indusind Bank Ltd. Vehicle for Sale as is where condition through Open Auction Commercial Vehicle 1) TS08UJ9071, 2) TS08UJ9072, Ashok Leyland UE2820/TM/RMC. Ph: 9959454269. NT-331779

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఔట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

HOUSE FOR SALE

★Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808

HOUSE FOR SALE

★House for Sale: Yousufguda Rahmath Nagar, 70 Yards G Plus 2. Contact: 7396811872. NT-25266

BUILDING & CONSTRUCTION

★కేవలం 1650/- లకే per Sft.. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజనీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. Ph: 9398162671. NT-338756

CATERING

★రుచికరమైన శుచికరమైన వంటలు మా ప్రత్యేకం... మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు సౌత్ ఇండియన్, వెజ్, నాన్-వెజ్, చైనీస్ వంటలు మీకు నచ్చిన రీతిలో, మీరు మెచ్చే విధంగా క్యాటరింగ్ చేయబడును. Cont: 7981220427. NT-338755

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

★మాదాపూర్, మేడ్చల్, ఫోరంమాల్, బోలిచౌకి, పంజాగుట్టలో పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్, లేడీస్ కావలెను. ESI, PF కలదు. SBN సర్వీసెస్, పంజాగుట్ట. 8790888171 / 9121949397. NT-331780

CHANGE OF NAME

★I, RAMASRINIVAS MOGILIPALA, W/o. Srinivas Mogilipala, R/o. H.No. K-902, 9th Floor, SMR Vinay Iconia, Masjidbanda Road, Gachibowli, Rangareddy-500 089, hereby inform that My Name as per Aadhar Card is RAMASRINIVAS MOGILIPALA and as per Passport RAMA MOGILIPALA. All these Names are belongs to me. NT-338763

CHANGE OF NAME

★I, SUKLA RANI SHARMA, W/o. Putatunda Kumardeep, R/o. Flat # 401, Kranti Enclave Apartment, Saradanagar, Old Ramanthapur, Ramanthapur, Hyderabad, Telangana-500 013 have Changed My Name from Sukla Rani Sharma to Sukla Putatunda. NT-333065

★I, KARINGULA SRINIVAS REDDY, S/o. Late Narsimha Reddy, R/o. 6-5, Plot NO. 813, Budda Nagar Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri Dist., T.G. Changed My Daughter Name as KARINGULA VAISHNAVI *REDDY* instead of KARINGULA VAISHNAVI. NT-335165

★I, VEMULA PULLAIAH, S/o. Vemula Rajamallu, R/o. 13-116, Kamala Nagar Colony, Medipally, Medchal-Malkajgiri District, Telangana. Changed My Surname as VAMULA PULLAIAH reason that as the Astrology. NT-335166

★I, GANAPURAM MARKENDEYULU, S/o. G.Narahari, R/o. 9-1, Sairam Nagar Colony, Peerzadiguda (